నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,28 ఏప్రిల్ 2024

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడికి గ్లోబల్ 'సపోర్ట్'

తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్ : ఈనెల 23 తేదీ రాత్రి అత్తిలికి చెందిన రౌతు చంద్ర మణికంఠ మోటార్ సైకిల్ డివైడర్‌ను ఢీఢీ కొట్టి తీవ్రమైన గాయాలపాలు అయ్యాడు. అతనికి గ్లోబల్ సపోర్టు ఆర్గనైజేషన్ సహాయం అందించింది. కాగా అతను ఫ్లవర్ డెకరేషన్ కార్మికుడు. రోజువారి 500 రూపాయలు ఆదాయం కలిగి ఉంటాడు.వారిది చాలా పేద కుటుంబం.తండ్రి కూడా ఈమధ్యనే మరణించడం జరిగింది.ఆర్థికంగాచాలా ఇబ్బందులు పడుతున్నారు. తనని స్థానిక హాస్పిటల్‌కి తరలించగా రాజమండ్రి మంచి స్పెషలిస్ట్ డే చూపించమని డాక్టర్లు చెప్పారు.మణికంఠను రాజమండ్రి సన్ స్టార్ హాస్పిటల్ లో జాయిన్ చేశారు.రోజుకి సుమారు 25 వేల రూపాయలు ఖర్చు అవుతున్నదని,వారు గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ త్రికలను సంప్రదించగా దాతలు ద్వారా రూ.30,500 సేకరించి ట్రస్టి చెన్నా జనార్దన్ రావు రాజమండ్రి ఆసుపత్రికి వెళ్లి బిల్లు చెల్లించారు. గాయపడిన వ్యక్తికి గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ సహాయం అందించింది.

మేనిఫెస్టో ను భగవద్గీత, ఖురాన్, బైబిల్ లా భావించే వ్యక్తి జగన్

- అమలు చేయగలిగిన హామీలే ప్రకటించిన సీఎం

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్రానికిదిక్సూచిలాంటిదనిరాష్ట్రఉప ముఖ్యమంత్రి, తాడేపల్లి గూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ అన్నారు. వైఎస్ఆర్సిపి ఎన్నికల మేనిఫెస్టో పై తాడేపల్లి గూడెంలోని నివాసంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల ఉత్సాహాన్ని కొనసాగిస్తూ వైఎస్ఆర్సిపి ఎన్నికల మేనిఫెస్టో ఉందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పట్ల చెప్పాడంటే చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. దానికి అనుకూలంగానే గత ఐదేళ్లలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అనేకం అమలు చేసి చూపించిన ఘనత సీఎంజగన్‌కేదక్కుతుందన్నారు.ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథాలైన భగవద్గీతగా, బైబిల్‌గా, ఖురాన్‌గా భావించి నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక పార్టీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దేశంలోనే గుర్తింపు పొందింది అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న 2024 ఎన్నికల మేనిఫెస్టోలో గత పథకాలు అన్నిటిని కొనసాగిస్తూ వాటి ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయం మరింతపెంచిసీఎంజగన్ మేనిఫెస్టో ప్రకటించారు అన్నారు.కాపు నేస్తం, ఈబీసీ నేస్తం కింద కాపు, అగ్రవర్ణాల మహిళలకు ఏడాదికి 15000 రూపాయలు చొప్పున నాలుగు విడతల్లో 60000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అలాగే అమ్మ ఒడి కింద ఇచ్చే సహాయం మొత్తాన్ని 15 నుంచి 17 వేలకు పెంచడం

జరిగిందన్నారు. ఇంకా జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన ఇలా అనేక సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ వైఎస్ఆర్సిపి మేనిఫెస్టో రూపొందించడం జరిగింది అన్నారు.రహదారులు, సాగునీటి రంగానికి, మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలు అభివృద్ధి జరిగేలా పాలన వికేంద్రీకరణ కు వైసిపి మేనిఫెస్టోలో ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా వైసీపీ మేనిఫెస్టో ఉందని, మే 13 న జరగబోయే పోలింగ్ లో ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి కొట్టు సత్యనారాయణ తెలియజేశారు.

విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ గడువు1 వరకు పెంపు

భీమవరం, మేజర్ న్యూస్: విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ గడువును మే1 వరకు పొడిగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగి ఏ జిల్లాలో, ఏ నియోజకవర్గంలో ఓటరుగా నమోదైనా తాను విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతంలోని ఫెసిలిటేషన్ సెంటర్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు.ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బందికి పోలింగ్ రోజుఓటుహక్కు వినియోగించుకునే అవకాశం ఉండదుకాబట్టి వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పోలింగ్ కంటే ముందుగానే ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. దీని కొరకు ప్రత్యేకంగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు, సిబ్బంది, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ ఆఫీసర్స్, ఫైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్ టీమ్, అకౌంటింగ్, సెక్టోరల్ అధికారులు, బీఎల్ వోలు, పోలీస్, అత్యవసర సేవల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ పొందేందుకు అర్హులన్నారు. ప్రత్యేకంగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫారమ్ 12 దరఖాస్తులను పూర్తి చేసి ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఓటర్ గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీలను జత చేసి సంబంధిత ఏఆర్వోకు అందజేయాలన్నారు.వాటిని అధికారులు వారి సొంత నియోజకవర్గానికి పంపడం జరుగుతుందన్నారు. ఒక జిల్లాలో విధుల్లో ఉన్న ఉద్యోగికి మరో జిల్లాలో ఓటు ఉంటే తాను పనిచేస్తున్న జిల్లా కేంద్రంలోని ఫెసిలిటే షన్ సెంటర్లో ఈ పోస్టల్ బ్యాలెట్ను వినియోగించు కోవచ్చునని తెలిపారు. ఇదే నిబంధన నియోజకవర్గాలకు కూడా వర్తిస్తుందన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి మే 6 నుండి మే 8 చివరి తేదీగా ఎన్నికల సంఘం ప్రకటించిందన్నారు. ఇలా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఉద్యోగికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఉద్యోగులకు ప్రత్యేకంగా ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ను ఏర్పాటు చేస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం ఏ తేదీన, ఏ విభాగం అధికారులు, సిబ్బంది ఓటు వేయాలో శాఖాధిపతుల ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్లను కూడా ఈవీఎంలతో పాటు మాత్రమే లెక్కించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

కాళ్ల మండలంలో టిడిపి అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు ప్రచారం

కాళ్ళ, మేజర్న్యూస్: టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కనుమూరి రఘురామ కృష్ణంరాజు శనివారం కాళ్ల మండలంలో విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా పెదమిరం , సీసలి, కాళ్ళ, కాళ్ళకూరు, జువ్వలపాలెం గ్రామాలలో గడపగడపకు ప్రచారం జరిపారు. ఆయనకు ఆయా గ్రామ ప్రజల నుండి విశేష ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఉండి నియోజకవర్గ జనసేన కన్వీనర్ జుత్తిగ నాగరాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇండియా కుటమితోనే ప్రత్యేక హోదా సాధ్యం

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య, ఎమ్మెల్యే అభ్యర్థి నోబుల్

మండవల్లి,మేజర్ న్యూస్: ఏలూరు పార్లమెంటు ఇండియా కూటమి అభ్యర్థి కావూరి లావణ్య, కైకలూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొడ్డు నోబుల్ శనివారం కైకలూరు నియోజకవర్గం నాలుగు మండలాల్లో బైక్ ర్యాలీగా పర్యటించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని, బీజేపీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న మనకు ఒరిగింది ఏమి లేదని, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీ కరణ చేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు.బీజేపీ ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న టిడిపి, జనసేన, వైసీపీ ప్రభుత్వాలను నమ్మకండి, ఈసారి బీజేపీ ప్రభుత్వం వస్తే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి వారికి అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మనకు స్వేచ్ఛ,స్వతంత్రం ఇచ్చిందని, ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు మీ వంతు సహకారం అందించాలని ఏలూరు పార్లమెంటు అభ్యర్థి కావూరి లావణ్య, కైకలూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొడ్డు నోబుల్ ప్రజలను కోరారు.

ఆటో డ్రైవర్లను ఓట్లు అభ్యర్థించిన కానూరి

నరసాపురం,మేజర్న్యూస్ :నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీఅభ్యర్థి కానూరి ఉదయభాస్కర కృష్ణ ప్రసాద్ బుజ్జి శనివారం ఆటో డ్రైవర్లు, ఓనర్ల లను కలసి ఓట్లు అభ్యర్థించారు.ఆటో రిక్షా స్టాండ్ యాజమాన్యం ఇబ్బందులను తెలుసుకున్నారు. కరోనా తర్వాత చాలామంది నిత్యవసర సరుకులు పెట్రోల్ ధరలు డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల ఆటో యాజమాన్యం లాంటివారు చాలా నష్టాలు చూస్తున్నారని వివరించారు. ఈ ప్రభుత్వంలో కోట్ల మంది ఉండగా ఏదో కొద్ది మందికి సంక్షేమ పథకాలు ఇచ్చి మేము అన్నీ చేశామని మీడియా ప్రసారాలు ద్వారా ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వాన్ని ఓడించాలని హస్తం గుర్తుపై వేసినట్లయితే కొత్తగా రోడ్లు నిర్మిస్తామని ప్రత్యేక హోదా సాధిస్తామని, నరసాపురంలో వశిష్టవారధిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సమన్యాయం చేస్తామని జాతీయ కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుపై ఓట్లు వేయాలని కాంగ్రెస్ అభ్యర్థి కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చేగొండి బాలాజీ, మల్లిపూడి శ్రీనివాస్,సాధనాల పుల్లయ్య నాయుడు,మోకా శ్రీనివాస్, సోడా దాసి శ్రీధర్,పోతురాజు రాజు హరి వల్లేశ్వర బాబు, కొప్పర్తి కృష్ణమూర్తి, అరుణ్ లతా తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే తనపై అసత్య ప్రచారం

వైసీపీ నాయకుల తీరుపై చింతమనేని ధ్వజం

పెదవేగి, మేజర్న్యూస్: వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని, వైసీపీ నాయకులు అమాయకులను బలి చేస్తున్నారని దెందులూరు కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ వైసీపీ తీరుపై ధ్వజమెత్తారు. పెదవేగి మండలం లక్ష్మీపురంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో దళితులపై దాడిచేశానని అసత్య ప్రచారాలు చేస్తున్న సంఘటనపై జనసేన, బీజేపీతో కలిసి దుగ్గిరాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది కావాలని ప్రచారం మధ్యలోకి వచ్చి గొడవ పెట్టుకున్నారని, మేమంతా ఎంతో సంయమనంతో ఉన్నప్పటికీ మరింతగా రెచ్చిపోయి మాట్లాడారని చెప్పారు. ఓటమి భయం వైసీపీని వెంటాడుతోందని, దీంతో వైసీపీ నాయకులు కొంతమందిని ఉసిగొల్పి ప్రచారంలో అడ్డంకులు సృష్టించి, లబ్దిపొందాలనే దుర్బుద్ధితో వ్యవహరిస్తున్నారన్నారు. ఇది సరైన విదానం కాదని, ఇలాంటి నీచమైన, దుర్మార్గపు, కుటిల రాజకీయాలు చేయడం ఒక్క వైసీపీకే చెల్లుతుందని ఆయన ఎద్దేవా చేశారు. తనతో పాటు ప్రచారంలో పాల్గొన్నాడని లక్ష్మీపురం పంచాయతీ వీరంపాలేనికి చెందిన బెజవాడ తేజ అనే కార్యకర్తపై విచక్షణారహితంగా దాడిచేశారని, తీవ్రంగా గాయపడ్డ తేజ ఏలూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని చెప్పారు. టీడీపీ ప్రచారానికి వస్తున్న స్పందనచూసి, ఓర్వలేని వైసీపీ నేతలు ఇలా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయన

ఆగ్రహం వ్యక్తంచేశారు. లక్ష్మీపురంలో ఓట్లను అభ్యర్థిస్తూ వెళ్తున్న తనను అసభ్య పదజాలంతో దూపించినా పట్టించుకోకుండా ముందుకెళ్ళానని, గంట తరువాత పెదవేగిలో ప్రచారంలో అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నించారని ఆయన పేర్కొన్నారు. ఎంతగా సర్దుకుపోతున్నా వెంటాడుతున్న ఓటమి భయాన్ని దాచిపెట్టుకోవడానికి దాడులకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు ఘంటసాల వెంకటలక్ష్మి, కొఠారు ఆదిశేషు టిడిపి నాయకులు బొప్పన సుధాకర్, తాత సత్యనారాయణ, మేకా కనకరాజు, లావేటి శ్రీనివాసరావు, మోరు శ్రావణి. గారపాటి రామసీతయ్య,యర్రా రఘు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలను పరిశీలించిన ఆర్డీవో

నర్సాపురం,మేజర్న్యూస్:సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి స్థానిక వైయన్ కళాశాలలో స్ట్రాంగ్‌రూముల్లో భద్రపరి చిన ఈవీఎంలను , నరసాపురం ఆర్డీవో, అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎంఅచ్యుత్ అంబారీష్ శనివారంపరిశీలించారు. ఈవీఎంల

స్ట్రాంగ్ రూములకు ఏర్పాటుచేసిన సీసీ కెమెరా లను పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడారు. ఎ టువంటి ఇబ్బందులు కలిగిన తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని భద్రతా సిబ్బందికి సూచించారు. ఆయన వెంట నరసాపురం తాసిల్దార్ ఎన్ ఎస్ ఎస్ ప్రసాద్ ఉన్నారు.

దళితులపై దాడి చేసిన చింతమనేనిని అరెస్ట్ చేయాలి

చంద్రబాబు కూడా క్షమాపణ చెప్పాలి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, ఎస్ సి, బిసి నేతల డిమాండ్

ఏలూరు, మేజర్న్యూస్ : ప్రజాస్వామ్యంలో హింస సంస్కృతికి చోటు లేదని, దళితులపై దాడి చేసిన చింతమనేని ప్రభాకర్‌ను వెంటనే అరెస్టు చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి డిమాండ్ చేశారు. శనివారం దెందులూరు ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తేరా ఆనంద్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ 93 కేసులున్న చింతమనేని ప్రవర్తన రోజురోజుకి దిగజారుతుందన్నారు. వైసీపీ కార్యకర్తలపై చింతమనేని దాడులను తీవ్రంగా తీసుకుంటామన్నారు. మా వాళ్ళపైనే దాడులు చేసి తిరిగి మాపైనే ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అన్నారు.ఇలాంటి వారికి టిక్కెట్లు ఇచ్చిన చంద్రబాబు దళితులకు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు.నియోజకవర్గంలోదళితులుఆగ్రహంతో రగిలిపోతున్నారని వారందరిని సముదాయించి, శాంతింప చేస్తున్నామన్నారు. ఓటమి భయంతో సైకోలా ఆయన మారాడన్నారు. 'దమ్ము ఉంటే ఎన్నికల్లో మమ్మల్ని ఎదుర్కొ... కాని ప్రజల జోలికి వస్తే సహించేది లేదు' అన్నారు అబ్బయ్య చౌదరి. ప్రణాళిక ప్రకారం వైసీపీ సానుభూతిపరులపై మూడు చోట్ల దాడి చేయడం సిగ్గు చేటు అన్నారు. 93 కేసులున్న ఆయన ఇకనైనా ప్రవర్తన మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలుతీవ్రంగా ఉంటాయన్నారు. చింతమనేనిదాడి చేసి దుర్భాషలాడుతున్న వీడియోను విలేకరుల సమావేశంలో చూపించారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తేరా ఆనంద్ మాట్లాడుతూ రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసిన సమయం నుంచి ఇప్పటి వరకు దళితులపై దాడులు, దౌర్జన్యాలు, బూతులు తిట్టడం మానలేదన్నారు.మీకెందుకు రాజకీయాలు... అనే దళితులను అన్నందుకు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీకి, దెందులూరులో కి గుణపాఠం నేర్పినా బుద్ధి రాకపోవడం సిగ్గు చేటు అన్నారు. ఇకపై ఏదైనా సంఘటన జరిగే నియోజకవర్గంలో నువ్వు ఎలా తిరుగుతావో చూస్తానన్నారు. చింతమనేనిపై వెంటనే ఎన్నికల కమిషన్‌కు, ఎస్సీ కమిషన్‌కు, కోర్టులకు ఆధారాలతో ఫిర్యాదు చేస్తామన్నారు. బీసీ సెల్

జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ చింతమనేని ప్రభాకర్ దుర్మార్గ వైఖరినిప్రోత్సహిస్తున్నచంద్రబాబుఈ తప్పిదాలన్నం టికిముఖ్య కారకుడన్నాడు. దెందులూరు నియోజవర్గంలో బీసీలు, ఎస్సీలను కించపరిచే విధంగా మాట్లాడటం ఆయన కి అలవాటుగా మారిందన్నారు. ఒకసారిబుద్ధిచెప్పినా మార్పు రాకపోతే బీసీలు, ఎస్సీలు శాశ్వతంగా బుద్ధి చెబుతారని,ఈ ఎన్నికలే చింతమనేనికి చివరి ఎన్నికలు అన్నారు. ప్రజలందరూ ఆయన తీరును గమనిస్తున్నారని, డిపాజిట్లు కూడా రాకుండారాజకీయాలకుదూరంకావడం తధ్యమన్నా రు. జడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు మాట్లాడుతూ దళితులంటే ఎందుకుఅంతచిన్నచూపు అని చింతమనేనిని ప్రశ్నించారు. ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకుంటామని, మీ విషయం తేలుస్తామని ఖబడ్దార్‌చింతమనేనిఅంటూ హెచ్చరించారు. కులప్రస్తావన తీసుకువచ్చి దాడులుచేస్తేనియోజకవర్గంలో నువ్వు ఎలా తిరుగుతావు... ఎలా గెలుస్తావని ప్రశ్నించారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు కత్తుల రవి మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో దళితులను దూషించిన అనంతరం ఎన్నికల్లో ఫలితాలన్ని అనుభవించారన్నారు.మళ్ళీ దూషించి దాడి చేశారనిఈఎన్నికల్లో అవే ఫలితాలనుఓటమి రూపంలో అనుభవించక తప్పదన్నారు. దళితులుంతా వస్తే మీ పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మండలి కొండలరావు, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పులవర్తి దేవానంద్, పర్వతనేని నాగయ్య, గుంపుల ఇస్రాయేలు, గొట్టేటి స్టాలిన్, తాతా సత్యనారాయణ, సర్పంచ్ప్రభుదేవ,బళ్ళ విజయ్‌కుమార్, బాధిత సోదరుడు, న్యాయవాది యర్రా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా ఓటరు స్లిప్పుల పంపిణీ

ఓటర్లు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

ఏలూరు,మేజర్న్యూస్: సాధారణ ఎన్నికలకు సంబంధించి ప్రతి ఓటరుకు షెడ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్పులు(ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్) పంపిణీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, బిఎల్‌వోలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో ఇంటింటికి ఓటరు స్లిప్పుల పంపిణీలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. సంబంధిత ఓటరు స్లిప్పులు ఆయా గ్రామాల్లో ఇంటింటికి బిఎల్ఓల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనితమఓటుహక్కునుతప్పక వినియోగించు కోవాలని కోరారు.

సకల శుభాలు కలుగజేసే శీ సంపత్ వినాయకుడు

అత్యంత వైభవంగా సంకటహర చతుర్దశ హోమములు

పెనుగొండ, మేజర్ న్యూస్: పెనుగొండ గ్రామపంచాయతీ వద్ద గల శ్రీ సంపత్ వినాయకుని ఆలయము నందు ఉదయం 6 గంటల నుండి సంకట హర చతుర్దశ సందర్భంగా శుక్ర యజుర్వేద పండితులు వడగం సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమము నవగ్రహ హోమంలో మృత్యుంజయ హోమములు అత్యంత వైభవంగా నిర్వహించారని ఆలయ నిర్వహకులు తేతలి శ్రీరామారెడ్డి తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీరామారెడ్డి మాట్లాడుతూసకల విఘ్నాలకు అధిపతి ఆ గణేషుడు. నిత్యం విగ్నేశ్వరుడిని పూజిస్తే అన్ని సంకటాలు, బాధలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. అందుకే ప్రతి మాసంలో పౌర్ణమి తర్వాత వచ్చే చతుర్థినాడు సంకటహర చతుర్థిని నిర్వహిస్తారు. దీనినే 'సంకష్టహర చతుర్థి' లేదా 'సంకష్టి చతుర్థి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున ఆ స్వామి వారిని నిండుమనసుతో ఆరాధిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని గణపతిపురాణం చెబుతోందిఅన్నారు. భక్తులు ఉదయం 6 గంటల నుండి అధిక సంఖ్యలో రావడంతో స్వామి వారికి విశేష అభిషేకములు మారేడు దళార్చన అత్యంత వైభవంగా నిర్వహించామని నిర్వాహకులు తేతలి శ్రీరామారెడ్డి ఉషారాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా (సతీష్ మెడికల్స్)సత్యవరపు సుబ్రహ్మణ్య గుప్తా దంపతులు, ప్రవీణ్ కుమార్ దంపతులు పాల్గొని భక్తులకు ప్రసాదములు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా స్ఫూర్తితో ఫస్ట్ ఎయిడ్ సెంటర్



పెనుమంట్ర, మేజర్న్యూస్:సామాన్యునికి సైతం ప్రథమ చికిత్స అందించడమే తన ముఖ్యఉద్దేశమని బెతేస్తా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ మెడికల్ ప్రాక్టీషనర్ ముప్పిడి రాహుల్ అన్నారు.సత్యవరం గ్రామంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను ముప్పిడి కృపానందం బాబు, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ల్యాబ్అధినేత కర్రి నరేంద్ర రెడ్డి,ముప్పిడి జీవరత్నం, ఎమ్మెలియమ్మ,ముప్పిడి కృపానందం బాబు,పులుగోరు నాగ వేణి పాల్గొన్నారు

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి .. శ్రీ కృష్ణంరాజు

నరసాపురంరూరల్, మేజర్ న్యూస్ : నర్సాపురం నియోజకవర్గంలో తన తండ్రి ముదునూరి ప్రసాద్ రాజు చేసిన అభివృద్ధిని చూసి మరొకసారి ఓట్లు వేసి గెలిపించాలని ప్రసాదరాజు తనయుడు శ్రీ కృష్ణంరాజు కోరారు. శనివారం మండలంలోని తూర్పుతాళ్ళు గ్రామంలో "ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమం"లో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల పర్వం మొదలైన దగ్గర నుండి తండ్రికి తోడుగా, వడివడిగా అడుగులు వేస్తూ, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, పరిచయం చేసుకుంటూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఆయనకు తోడుగా వైసీపీ పార్టీలోని యువ కార్యకర్తలు నాయకులు నిలుస్తున్నారు. మునుపె న్నడుగు జరగనటువంటి అభివృద్ధిని అయిదేళ్లలో చేసామని, మరొకసారి అవకాశం ఇస్తే పురోగతిలో ఉన్న పనులు పూర్తి చేస్తామని శ్రీ కృష్ణంరాజుప్రజలకు వివరిస్తున్నారు.మండలవైసీపీ అధ్యక్షులుదొంగ మురళీకృష్ణ, వైస్ యం పి పి ఉంగరాల రమేష్ నాయుడు, వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షులు చినమిల్లి చంద్రశేఖర్, పలువురు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ఉమ్మడి భ్యర్థులను గెలిపించండి.. బండారు

మొగల్తూరు, మేజర్ న్యూస్ : మండలంలోని మూత్యలపల్లి మోడీ గ్రామంలో శనివారం టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ లను గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ప్రచారం చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు అన్ని విధాల నాశనం చేశారని, భవిష్యత్తులో అలా జరగకుండా ఉమ్మడి అభ్యర్థులకు ఓట్లు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులను దగా చేసిన జగన్ రెడ్డి : జనసేన నేత రవీంద్ర

నర్సాపురం,మేజర్న్యూస్ : దళితులను చంపి, హింసించిన వ్యక్తులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యతనికి దళిత జాతికి తీవ్ర అన్యాయం చేశారని జనసేన జిల్లా సహాయ కార్యదర్శి బందెల రవీంద్ర అన్నారు. శనివారం మండలంలోని రుస్తుం బాధలో ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడారు. భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ ప్రాంతాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధిని, రాజ్యాంగ ఉల్లంఘన చేసి ఇతర అవసరాలకు వాడుకున్నారని ఆయన అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ ను, ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసి ఎస్సీలకు దక్కవలసిన నిధులను పక్కదారి పట్టించారు అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో అభివృద్ధి కోసం ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టకపోగా ఆ వర్గాలకు చెందవలసిన నిధులను ఇతరులకు కేటాయించి సామాజిక న్యాయమని కొత్త పదం తీసుకువచ్చారన్నారు. దళితులకు చెందాల్సిన నిధులను ఇతరులకు మళ్లించే హక్కు జగన్ రెడ్డికి ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.అంబేద్కర్ విదేశీ విద్యకు జగనన్న విదేశీ విద్యని పేరు మార్చుకుని సొంత సొమ్ము ఇచ్చినట్లు డబ్బా వాయించుకుంటున్నారన్నారు. దళితులకు సంబంధించిన 27 పథకాలను రద్దుచేసి ఆ జాతికి తీవ్ర ద్రోహం చేశారన్నారు. దళిత మహిళలు వివాహం చేసుకుంటే గత ప్రభుత్వంలో 50,వేలు సహాయం చేసే వారని, ముఖ్యమంత్రి అవ్వకముందు ఆ పథకానికి లక్ష ఇస్తానని చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మూడు సంవత్సరాల పాటు గాలికి వదిలేసి, అనంతరం పదవ తరగతి పాస్ అయితేనే పథకం వర్తిస్తుందని మెలిక పెట్టారన్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత దళిత జాతిని ఇంత పెద్ద మొత్తంలో దగా చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తప్ప ఇంకెవరూ లేరు అన్నారు. దళిత విద్యావంతులు, మేధావులుదళిత వర్గానికి జగన్ రెడ్డి చేసిన మోసాన్ని గమనించి ఈ ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలని రవీంద్ర కోరారు.

శ్రీవారి సన్నిధిలో జనరల్ పరిశీలకులు రమణ

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి కైకలూరు నూజివీడు చింతలపూడి పోలవరం నియోజకవర్గం ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ రమణ శనివారం ఉదయం విచ్చేశారు.ఆయనకి ఆలయ అధికారులు ఆలయ తూర్పు గోపురం వద్ద పూర్ణకుంభ స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు అనంతరం స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలుపలికిస్వామివారిశేష వస్త్రాన్ని ప్రసాదాలను అందించారు. దేవాలయ సిబ్బంది ఆయనకు స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో స్థానిక స్టేషన్ ఎస్ఐ సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనాసుర రక్త చరిత్రపై ఎన్డీఏ చార్జ్ షీట్ ఆవిష్కరణ

సబ్ ప్లాన్ నిధులకు అర్థం లేకుండా చేశారు : కూటమి నాయకులు

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు అర్థం లేకుండా జగన్ ప్రభుత్వం చేసిందని టిడిపి తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి విమర్శించారు. శనివారం తాడేపల్లిగూడెం ఎం వి ఆర్ గ్రాండ్ లో విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనాసుర రక్త చరిత్రపై ఎన్డీఏ చార్జ్ షీట్ ను ఆవిష్కరించారు. బాబ్జీ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మీకు అవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. ఇతర రాష్ట్రాలు లేనివిధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని ఆరోపించారు. కరెంటు సభ్యులను పదిసార్లు పెంచిన ఘనత ఏపీలోనే ఉందన్నారు. కేంద్రం ఇస్తున్న రాసిన బియ్యాన్ని సైతం సక్రమంగా అమలుచేయడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగను పురస్కరించుకుని అందించే నిత్యావసర సరుకులు జగన్ ప్రభుత్వం తిలోధకా లిచ్చిందన్నారు. ఇంటింటికి రేష్మి కంపెనీ పేరుతో వ్యాన్లు కొనుగోలు చేసి వేల కోట్లు దుర్వినియోగం చేసిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయకపోగా కుప్పానికి నీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. పోలవరం ప్రాజెక్టు నాశనం చేసిందన్నారు. రాజధాని పేరు చెబితే వైజాగ్ ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకసారి అవకాశం ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తామని జగన్ చెప్పి నమ్మబలికారన్నారు. మరల అవి చేస్తాం ఇవి చేస్తాం అంటూ ప్రజల ముందుకు వస్తారని, దాని నుంచి ప్రజల్ని మేలుకొలుపే విధంగా ఎన్డీఏ చార్జ్ షీట్ ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఇక్కడ డిప్యూటీ సీఎం తమ్ముడికి సైతం వందల కోట్ల లబ్ధి చేకూర్చిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన 12 లక్షల కోట్లతో రెండున్నర లక్షల కోట్లు పథకాల రూపంలో లబ్ధి చేకూర్చినట్లు చెబుతుందన్నారు. మిగిలిన 8 లక్షల కోట్లు ఏం చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి నేత ఈతకోట తాతాజీ మాట్లాడారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, కూటమి నాయకులు వర్తనపల్లి కాశి, పరిమి రవికుమార్, కిలపర్తి వెంకట్రావు, పాతూరి రాంప్రసాద్ చౌదరిపాల్గొన్నారు.

అక్రమ మద్యం సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలి

ఆర్డిఓ అచ్యుత అంబరీష్

నర్సాపురం, మేజర్ న్యూస్:గ్రామాలలో అక్రమ మద్యం సరఫరా కాకుండా ప్రత్యేక నిఘ ఉంచాలని విఆర్వోలను గ్రామ సెక్రటరీలను ఆర్డిఓ అచ్యుత అంబారీష్ఆదేశించారు.సార్వత్రిక ఎన్నికలు 2024 సంబంధించి నరసాపురం మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ సెక్రటరీలతో ఆర్డిఓ, నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎం అచ్చుత్ అంబరీష్ శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అక్రమ మద్యం సరఫరాపై పూర్తి దృష్టి ఉంచాలని ఎక్కడైనా మద్యం నిలవలు, సరఫరా జరుగుతున్నట్టు తెలిస్తే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. మద్యం దుకాణాలలో అసాధారణ అమ్మకాలు జరిగినట్లయితే సదరు సమాచారాన్ని వెంటనే తెలియజేయాలని ఆదేశించారు. దీంతోపాటు నియోజకవర్గానికి ఓటరు స్లిప్ లు రానున్నాయని వచ్చిన వెంటనే ఓటరు స్లిప్పులు పంపిణీ ప్రారంభించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో హెూం ఓటింగ్కు గుర్తించబడిన వారికి ఇంటికి వెళ్లి ఓటు వేయించే కార్యక్రమంకు ముందుగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత అధికారులు ఆయా గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆర్వో ఎం అచ్యుత అంబరీష్ సూచించారు.

కూటమి అభ్యర్థి బొలిశెట్టి ఎన్నికల ప్రచారం

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస ప్రచారం కొనసాగింది. భారీ స్థాయిలో హాజరైన మహిళలు అడుగడుగున హారతులతో బొలిశెట్టి కి స్వాగతం పలికారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, సజ్జ సుబ్బు, పైబోయిన వెంకటరామయ్య పలువురు పర్యవేక్షణలో ఈ ప్రచార కార్యక్రమం భారీ జన సందోహం మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్యులపై ఇక్కడి శాసనసభ్యుడు చేస్తున్న అక్కృత్యాతులను దుయ్యబట్టారు. సొంతింటి కలను దూరం చేసేందుకు కొట్టు సత్యనారాయణ ఇంటికి పరిమితం అయ్యే రోజులు దగ్గరపడ్డాయని బొలిశెట్టి విమర్శించారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు 14 నుండి 19 వార్డుల ప్రజల కష్టాల్లో మేమున్నామని కనీస అవసరాలు అయినా రోడ్లు త్రాగునీరు అందించేందుకు మా వంతు ప్రయత్నాలు చేశామని ఇప్పటి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయని విమర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న తాడేపల్లిగూడెం టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి, బిజెపి ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, నరసయ్య సోమేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో టీడీపి కూటమి అభ్యర్థి పార్థ సారథి ఎన్నికల ప్రచారం

అగిరిపల్లి,మేజర్న్యూస్: నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలంలో శనివారం వడ్లమాను, చొప్పరమెట్ల, కలటూరు, ఈదులగూడెం, వట్టిగుడిపాడు గ్రామాల్లో నూజివీడు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని,దొరల పాలనకు అంతం పలికి,మీ పెద్ద పాలేరుగా అవకాశం ఇవ్వాలని, ఒక్కసారి అవకాశం ఇస్తే, నూజివీడు నియోజకవర్గ అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని పార్థసారథి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు మహిళలుతదితరులు పాల్గొన్నారు.

రెబల్‌గా స్వతంత్ర అభ్యర్థులు

ప్రధాన పార్టీలకు లాభమా? నష్టమా?

ఉపసంహరణ తరువాత స్వతంత్రులు బరిలో ఉంటారా? బుట్టాయిగూడెం,మేజర్న్యూస్ : ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థులునిలిచారు. స్వతంత్ర అభ్యర్థుల ప్రభావం ఏమైనా ఉంటుందా. రెబల్‌గా వేసి ప్రధాన పార్టీల ఓట్లు చీల్చుతారా అనే ప్రశ్నలు నియోజకవర్గంలో వినిపిస్తున్నాయి. ప్రధాన పార్టీలైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెల్లం రాజ్యలక్ష్మి కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దువ్వెల సృజన లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కొంతమంది పార్టీలో టిక్కెట్లు రానివారు రెబెల్ గా పోటీ చేస్తున్నారు.స్వతంత్ర అభ్యర్థులుగా మొడియం సూర్యచంద్రం, బాడిస బుజ్జి దొర, మొడియం శ్రీనివాసరావు, కాకా కృష్ణ తదితరులు నామినేషన్లు అందజేశారు.స్వతంత్ర అభ్యర్థుల ప్రభావం ఏమైనా ఉంటుందా. రెబల్ గా పోటీ చేసే అభ్యర్థుల వల్ల ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులకు లాభం చేకూర్చుతాయా నష్టం చేకూర్చితాయా అనే సందిగ్ధంలో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు. నష్టం చేకూర్చే అభ్యర్థులను నామినేషన్ ఉపసంహరించు కొనేలా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. మొడియం సూర్యచంద్రరావు తెలుగుదేశం పార్టీ ఓట్లను చీల్చుతారని ఆరోపణలు వినవస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ మద్దతుతోనే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారనే ఆరోపణలు లేకపోలేదు. మొడియం సూర్యచంద్రం పోటీలో ఉంటే కూటమి అభ్యర్థి ఓట్లు చీలిపోతాయని చెప్పుకుంటున్నారు. అంతేకాదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసంతృప్తి ప్రజానికం ముడియం సూర్యచంద్రరావు వైపే మొగ్గు చూపుతున్నట్లు నియోజకవర్గంలో వినిపిస్తున్నాయి. కాకా కృష్ణ, బాడిస బుజ్జి దొర, మొడియం శ్రీనివాసరావు లు ఓట్లు చీల్చుతారని చెప్పుకుంటున్నారు. దీనివల్ల ఎవరికీ ఆశించినంత మెజార్టీ రాదని చెబుతున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి స్వతంత్ర అభ్యర్థులు పోటీ ఎక్కువగానే ఉంది. బుట్టాయిగూడెం మండలం నుండి నలుగురు నామినేషన్ పత్రాలు అందజేశారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ సత్తా చాటుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థుల వల్ల ఎవరికి లాభం ఎవరికి నష్టం అనేది చెప్పలేకపోతున్నారు. నామినేషన్ ఉపసంహరణ తర్వాత బరిలో ఉండేది ఎవరో వారి ప్రభావం ఎంతవరకు పని చేస్తుందో అభ్యర్థిని బట్టి అంచనా వేయవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదు కుంటున్న మానవత

పోలవరం,మేజర్న్యూస్:అవసరమున్నా,ఆపదలో ఉన్న పేద ప్రజలకు సేవా చేయ్యాలనే సంకల్పంతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వెళుతుందని ఆ సంస్థ రీజనల్ మేనేజర్ వి.చంద్రయ్య అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సమీక్ష సమావేశమును విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా సంస్థ ద్వారా అగ్ని ప్రమాద బాధితులకు, వైద్య సహాయం అవసరమైన పేద వారికి,చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు మా వంతుగా కొంత ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు.మానవతా సంస్థను స్థాపించి 20 సంవత్సరాలు పూర్తయిందని చెప్పారు. రెండు దశాబ్దాలలో అనేక సేవలను అందచేయడం జరిగిందన్నారు. శాంతి రథాల పేరిట వాహనాలను ఉచితంగా ఏర్పాటు చేసి మృతదేహాలను స్మశాన వాటిక కు తరలించడానికి సహాయపడుతున్నామన్నారు.అలాగే మరణించిన వారి పార్థివదేహమును ఉంచటానికి ఫ్రీజరులను ఉచితంగా ఇస్తున్నామన్నారు.పోలవరం మండలంకు ఒక ఫ్రీజర్ ఇచ్చినట్లు వివరించారు. ప్రతినెల సేవా కార్యక్రమంలో భాగంగా ఐదువేల రూపాయల చొప్పున సహాయంను వైద్య తదితర అవసరాల ఉన్నవారికి ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ సమీక్ష సమావేశం కూడా ఎవరికి ఏ విధమైన సహాయం చేయ్యాలి అనే అంశంను చర్చించడానికి అని చెప్పారు. మానసిక వికలాంగు పిల్లల తల్లిదండ్రులకు ఇతోధికంగా చేయూతనివ్వాలనే ఉద్దేశంతో,మా వంతుగా కొంత సహాయం చేసి ఉపయోగపడలనే ఆలోచనతో డైపర్సులను అందిస్తునట్లు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులుగనేష్‌మాస్టర్‌అన్నారు. ఈ సందర్భంగా ఐదు వేల రూపాయల విలువ చేసే డైపర్స్ లను భవితస్కూల్ పిల్లలు ఏడుగురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతామండలకన్వీనర్‌ఆకుల. నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు పూనెం.పోసిబాబు, సెక్రటరీ కోటంరాజు.రాంబాబు, కోశాధికారి నారాయణ,చైర్మెన్ వెంకటేశ్వరరావు, కో చైర్మన్ చిలకా. రాంబాబు,ఉపాధ్యాయులు డోకుల.సత్యనారాయణ,అనిపెద్ది. ప్రసాద్, శ్రీనివాస గుప్తా,చిరంజీవి,విశ్రాంతఉపాడ్యాయులు ఆనందరావు, నాళం. గోపి మరియు భవిత స్కూల్ ఐ.ఆర్.పి.లు ఎం.దేవిఅంబికా, పి.గీతా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాధ్యత మాది ఓట్లేసి గెలిపించే బాధ్యత మీది

వీరవాసరం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబు, ఎంపి అభ్యర్థి శ్రీనివాస్ వర్మ

భీమవరం,/వీరవాసరం, మేజర్న్యూస్ :ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాలను ఎంతో అభివృద్ధి చేస్తామని, అభివృద్ధి చేసే బాధ్యత మాది అని, ఓట్లేసి గెలిపించే బాధ్యత మీ అందరిది అని మాజీ ఎమ్మెల్యే, భీమవరం ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం, తలతాడితిప్ప, వడ్డిగూడెం, చింతలకూటి గురువు, తోకలపూడి, తోకలపూడి పాలెం, పంజవేమవరం గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబు, ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వారి సమస్యలని తెలుసుకొని అధికారంలోకి రాగానే వెంటనే సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోదీ నాయకత్వం, రాష్ట్రంలో చంద్రబాబు సమర్థపాలన, పవన్ కల్యాణ్ పవర్ తో రాష్ట్రాన్ని, జిల్లాను భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని అన్నారు. ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ జగన్ పాలనలో ఎవరికీ గౌరవం లేకుండా పోయిందని, ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలు ఇబ్బందులు పడ్డారని బీసీ, ఎస్సీలను జగన్ దగా చేశారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగమిస్తుందని, మరోసారి ఆయన ప్రధానమంత్రి అవ్వాలంటే ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన వీరవాసరం జడ్పీటిసి గుండా జయప్రకాష్ నాయుడు, వీరవల్లి చంద్రశేఖర్, టీడీపి జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం,అభివృద్ధి చూసి ఓటెయ్యండి

అంజిబాబుకు అభివృద్ధి అంటే ఏమిటో తెలియదు నాడు నేడు కూడా నియోజకవర్గాన్ని నేనే అభివృద్ధి చేశాను

భీమవరం, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమం, చేసిన అభివృద్ధిని ప్రజలు దృష్టిలో పెట్టుకుని మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని స్థాపించే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం రెండో పట్టణంలోని 32, 33, 34, 35 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేసి నేడు తన వల్ల మేలు జరిగితేనే వైసిపి పార్టీకి ఓటు వేయండని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధైర్యంగా ప్రజలను అడుగుతున్నారని అన్నారు. చంద్రబాబు, ఆయన కూటమి ప్రజలవద్దకువెళ్లి వారు చేసిన అభివృద్ధిని వివరించే అవకాశం కూడా వారికి లేదని అన్నారు.

చంద్రబాబు 40 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నానని, 14 సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకుంటున్నారని, కానీ ఆయన హయంలో పేదలకు ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన చూస్తే రాష్ట్రంలో 31 లక్షల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసిన ఘనత దక్కించుకున్నారని అన్నారు. అంతే కాకుండా నవరత్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తూ లక్షల నుండి 5 లక్షల వరకు వారికి మేలు జరిగే విధంగా పనిచేశారని అన్నారు. ఇక భీమవరం నియోజకవర్గానికి వస్తే పదేళ్ళ పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన పులపర్తి అంజిబాబుకు అభివృద్ధి అంటే ఏంటో తెలియదు అన్నారు. ఆయన హయంలో ఆయన చెప్పుకోవడానికి ఒక్క శాశ్వత ప్రాతిపదికన జరిగిన అభివృద్ధి పని ఉందా అని ప్రశ్నించారు. అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండే అంజిబాబును ప్రజలు నమ్మవద్దని ఆయన సూచించారు. తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నానని, కరోనా లో సైతం ప్రాణాలను లెక్కచేయకుండా కరోనా బాధితులకు సేవలు అందించడం జరిగింది అన్నారు. భీమవరం పట్టణాన్ని, వీరవాసరం, భీమవరం మండల పరిధిలోని గ్రామాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. కాబట్టి ప్రజలు ఈ ఎన్నికలలో మరోసారి భీమవరం నియోజకవర్గానికి తనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా వైసీపీ నరసాపురం పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఉమాబాలను కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో వైసీపీ ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమా బాల, గ్రంధి బాలాజీ, పార్టీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, రెండో పట్టణ జెసిఎస్ కన్వీనర్ ఏ ఎస్ రాజు, ముత్యాల బుజ్జి,, కొప్పర్తి జనార్దన్, బొర్రా వాసు, పిప్పల నాని, కైలా పాండురంగారావు, రేవూరి గోగురాజు, అభిరుచి రఘు, కాంట్రాక్టర్ సుబ్బరాజు, కొల్లి ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజలను మళ్లీ మభ్య పెట్టేందుకు జగన్ ప్రయత్నం

పొడూరు, మేజర్ న్యూస్: మండలంలో కొమ్ము చిక్కాల గ్రామం నందు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తన కార్యాలయం నందు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన పోవాలని, జగన్ పై చార్జ్ సీటు ఎన్డీఏ తరఫున దాఖలు చేస్తున్నామని ఈ ప్రభుత్వం చెప్పే మాటలు బూటకం,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలు ను,మభ్యపెట్టి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు, ఎన్డీఏ పొత్తు రాష్ట్రంలో బలంగా ఉందని ప్రజలంతా ఎన్డీఏ కి పట్టం కట్టే విధంగా ఎదురుచూస్తున్నారని అన్నారు, అరకొరా పథకాలు ఇచ్చి ఇసుక మద్యం ద్వారా వేలకోట్లను దండుకున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది వైసీపీ ప్రభుత్వమేనని అన్నారు, బిజెపి పరిశీలకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పేద ప్రజలకు అనేక పథకాలు ప్రవేశ పెట్టారని అవి చేరకుండా జగన్ అడ్డుకుంటున్నారని అన్నారు, ఎస్సీ సభ్యుల నిధులను దారి మళ్లించి లక్షల కోట్లు ఏమైనా సమాధానం చెప్పాలని జగన్మోహన్ రెడ్డి పై ఎద్దేవా చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావూరి సుధా, కారం ముసలయ్య మల్లులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు,